## ప్రయాణమునకు ఆనందాది యోగములు

| ఆది | సోమ | మంగ | బుధ | గురు | శుక్ర | శని | యోగః | రో॥లు | యోగము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వి | మృగ | ఆశ్లేష | హస్త | అనూ | ఉ.షా | శత | ఆనందః | 15 | కార్యసిద్ధి |
| భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | కాలదండ | 27 | కార్యసిద్ధి |
| కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | ధూమ్రః | 8 | ధననష్టం |
| రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవతి | ధాత్రీ | 4 | కార్యసిద్ధి |
| మృగ | ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా | శత | అశ్వి | సౌమ్యః | 30 | సర్వసౌఖ్యం |
| ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ధ్వాంక్ష | 5 | కార్యహాని |
| పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | ధ్వజ | 10 | కార్యసిద్ధి |
| పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవ | రోహి | శ్రీవత్స | 3 | లాభం |
| ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా. | శత | అశ్వి | మృగ | వజ్రః | 2 | కార్యహాని |
| మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | పూ.భా | భర | ఆర్ద్ర | ముద్గర | 1 | కలహం |
| పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | ఛత్ర | 3 | స్త్రీలాభం |
| ఉత్తర | విశా | పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | మిత్రమ్ | 5 | మిత్రలాభం |
| హస్త | అనూ | ఉ.షా | శత | అశ్వి | మృగ | ఆశ్లే | మానస | 2 | కార్యలాభం |
| చిత్త | జ్యేష్ఠ | అభి | పూభా | భర | ఆర్ద్ర | మఘ | పద్మః | 1 | ఐశ్వర్యప్రదం |
| స్వాతి | మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | లంబః | 3 | కష్టం నష్టం |
| విశాఖ | పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | ఉత్పాత | 4 | ద్రవ్యనాశం |
| అనూ | ఉ.షా. | శత | అశ్వి | మృగ | ఆశ్లే | హస్త | మృత్యుః | 10 | సర్వదర్శనం |
| జ్యేష్ఠ | అభి | పూ.భా. | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | కాల | 5 | అవమానం |
| మూల | శ్రవ | ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | సిద్ధః | 7 | కార్యసిద్ధి |
| పూ.షా | ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | శుద్ధి | 6 | పనియగును |
| ఉ.షా | శత | అశ్వి | మృగ | ఆశ్రే | హస్త | అనూ | అమృతమ్ | 2 | కార్యసిద్ధి |
| అభి | పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | ముసల | 8 | దుఃఖం |
| శ్రవ | ఉ.భా. | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | గదా | 40 | చెరుపు |
| ధని | రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | మాతంగః | 2 | అశ్వ,లాభం |
| శత | అశ్వి | మృగ | ఆశ్లే | హస్త | అనూ | ఉ.షా | రాక్షసః | 9 | మిత్రకలహం |
| పూ.భా | భర | ఆర్ద్ర | మఘ | చిత్త | జ్యేష్ఠ | అభి | చరః | 8 | దుర్వార్తలు |
| ఉ.భా | కృత్తి | పున | పుబ్బ | స్వాతి | మూల | శ్రవ | స్థిర | 3 | మిశ్రమలాభం |
| రేవ | రోహి | పుష్య | ఉత్తర | విశా | పూ.షా | ధని | వర్ధమానః | 10 | శివదర్శనం |

## గౌరీ పంచాంగము

### పగటి ముహూర్తములు ఒక్కొక్కటి 1 1/2 గం. ప్రమాణం

| | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ఉద్యో | అమృ | రోగం | విషం | ఉద్యో | రోగం | విషం |
| 2. | లాభం | విషం | ఉద్యో | అమృ | విషం | జ్వరం | అమృ |
| 3. | విషం | ఉద్యో | జ్వరం | శుభం | జ్వరం | అమృ | జ్వరం |
| 4. | అమృ | లాభం | లాభం | ఉద్యో | లాభం | కలహం | ఉద్యో |
| 5. | శుభం | జ్వరం | అమృ | రోగం | అమృ | లాభం | శుభం |
| 6. | ధనం | అమృ | ఉద్యో | శుభం | విషం | శుభం | లాభం |
| 7. | అమృ | లాభం | విషం | ధనం | కలహం | ధనం | ధనం |
| 8. | విషం | ధనం | లాభం | అమృ | జ్వరం | అమృ | లాభం |

### రాత్రి ముహూర్తములు ఒక్కొక్కటి 1 1/2 గం. ప్రమాణం

| | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|---|
| 1. | శుభం | రోగం | జ్వరం | లాభం | శుభం | అమృ | విషం |
| 2. | అమృ | లాభం | ఉద్యో | రోగం | రోగం | జ్వరం | ఉద్యో |
| 3. | జ్వరం | ఉద్యో | కలహం | విషం | కలహం | కలహం | శుభం |
| 4. | రోగం | ధనం | లాభం | ఉద్యో | లాభం | లాభం | అమృ |
| 5. | కలహం | రోగం | రోగం | శుభం | ఉద్యో | శుభం | కలహం |
| 6. | లాభం | అమృ | లాభం | లాభం | జ్వరం | ధనం | రోగం |
| 7. | ఉద్యో | విషం | ఉద్యో | ధనం | లాభం | అమృ | అమృ |
| 8. | రోగం | జ్వరం | ధనం | లాభం | ఉద్యో | విషం | లాభం |

| రాహుకాలము | | గుళికా కాలము | |
|---|---|---|---|
| ఆది | సా. 4.30 ల 6.00 | ఆది | మ. 3.00 ల 4.30 |
| సోమ | ఉ. 7.30 ల 9.00 | సోమ | మ. 1.30 ల 3.00 |
| మంగళ | మ. 3.00 ల 4.30 | మంగళ | మ. 12.00 ల 1.30 |
| బుధ | మ. 12.00 ల 1.30 | బుధ | ఉ. 10.30 ల 12.00 |
| గురు | మ. 1.30 ల 3.00 | గురు | ఉ. 9.00 ల 10.30 |
| శుక్ర | ఉ. 10.30 ల 12.00 | శుక్ర | ఉ. 7.30 ల 9.00 |
| శని | ఉ. 9.00 ల 10.30 | శని | ఉ. 6.00 ల 7.30 |

సంపదలను పెంపు చేసుకుంటూ దానశీలుడైన ధనవంతుడు ధన్యుడు.

www.mulugu.com

## యమగండము

| | | | |
|---|---|---|---|
| ఆది | మ. 12.00 ల 1.30 | గురు | ఉ. 6.00 ల 7.30 |
| సోమ | ఉ. 10.30 ల 12.00 | శుక్ర | మ. 3.00 ల 4.30 |
| మంగళ | ఉ. 9.00 ల 10.30 | శని | మ. 1.30 ల 3.00 |
| బుధ | ఉ. 7.30 ల 9.00 | | |

## జనన మరణ సంబంధిత శౌచము (మైల) విషయాలు తెలుసుకోదగిన సంగతులు

1. మగశిశువు జన్మించిన - 11 రోజులు.
2. ఆడ శిశువు జన్మించిన - 11 రోజులు పురిటిమైల.
3. గర్భస్రావము 4, 5, 6 నెలలో అయితే - తండ్రికి.
4. 7,8,9 నెలలో గర్భస్రావం జరిగిన సంబంధితులందరికి శౌచ (మైల) దోషము వర్తించును.
5. పురిటి మైలను పురిటి పుణ్యం అంటారు.
6. ప్రేగులు మెడలో వేసుకొని శిశువు జన్మిస్తే శౌనకీయనాళావేష్ట శాంతి చేయాలి.
7. వర్జ్యము, యమగండము, అతిగండము, రాహుకాలములో శిశువు జన్మించిన (దోష సంపుటీకరణ)తో ప్రసూతి శాంతి చేయాలి. నామకరణం చేస్తే తప్పనిసరిగా చేయడం మంచిది.
8. మరణము సంభవించినపుడు మనం వెళ్ళి పరామర్శ చేసి, ఇంటికి వచ్చి (మరణము సంభవించినవారి ఇంటికి వెళ్ళినప్పుడు) స్నానం చేయాలి.
9. మృతదేహాన్ని చూసినా, స్నానం చేయాలి. తాకితే తలస్నానం చేయాలి.
10. శవం వద్ద పూలు తొక్కినా, మీద పడినా తలస్నానం చేయాలి. స్త్రీలయితే గుగ్గిలం పొగతో కేశములను సంప్రోక్షణం చేయాలి.

**ఆపదలో, కష్టంలో ఉన్నవారిని ఆదుకోవాలి, పరామర్శించాలి.**
**ఆ సమయంలో తప్పుకొన్న వారికి ఏ స్నానం చేసినా మానసిక మైల పోదు.**

## నక్షత్ర జనన ఫలితాలు

| నక్షత్రం | 1వ పాదము | 2వ పాదము | 3వ పాదము | 4వ పాదము |
|---|---|---|---|---|
| అశ్విని | తండ్రికి దోషము | దోషం లేదు | దోషం లేదు | దోషము లేదు |
| భరణి | దోషము లేదు | దోషము లేదు | పురుష జననమైన తండ్రికి శిశువునకు, స్త్రీ జననమైన తల్లికి శిశువునకు దోషం | దోషము లేదు |
| కృత్తిక | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| రోహిణి | మేనమామకు దోషము | తండ్రికి దోషము | తల్లికి దోషము | దోషము లేదు |
| మృగశిర | దోషము లేదు | దోషము లేదు. | దోషము లేదు | దోషము లేదు |
| ఆరుద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పునర్వసు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పుష్యమి | మేనమామకు దోషము | తల్లిదండ్రులకు దోషము | దోషము లేదు | దోషము లేదు |
| ఆశ్లేష | దోషము లేదు | తండ్రికి దోషము | తల్లికి దోషము | తండ్రికి శిశువునకు దోషము |
| మఖ | శిశువునకు తండ్రికి దోషము | దోషము లేదు | మగ శిశువు జన్మించిన తండ్రికి దోషము | దోషము లేదు |
| పూర్వఫల్గుణీ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తర ఫల్గుణీ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| హస్త | దోషము లేదు | దోషము లేదు | పుత్రుడు జన్మించిన తండ్రికి, పుత్రిక జన్మించిన తల్లికి సామాన్య దోషము | దోషము లేదు |
| చిత్త | తండ్రికి దోషము | తల్లికి దోషము | సోదరులకు దోషము | దోషము లేదు |
| స్వాతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| విశాఖ | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| అనూరాధ | దోషము లేదు | దోషము లేదు | దోషములేదు | దోషము లేదు |
| జ్యేష్ఠ | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము | ప్రబల దోషము |
| మూల | పుత్ర జననమైన తండ్రికి దోషము, పుత్రిక జన్మించిన పశువులకు హాని | పుత్ర జననమైన తల్లికి దోషము, పుత్రిక జన్మించిన సామాన్య దోషము | పుత్రుడు జన్మించిన ధన నష్టము, పుత్రిక జన్మించిన పితృ పక్షమునకు నకు హాని కలుగును | పుత్ర జననమైన సామాన్య దోషము పుత్రిక జన్మించిన మాతృపక్షమునకు హాని |
| పూర్వాషాఢ | స్వల్ప దోషము | స్వల్పదోషము | దోషము లేదు | స్వల్పదోషము |
| ఉత్తరాషాఢ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శ్రవణం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| ధనిష్ఠ | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| శతభిషం | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| పూర్వాభాద్ర | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము | సామాన్య దోషము |
| ఉత్తరాభాద్ర | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు |
| రేవతి | దోషము లేదు | దోషము లేదు | దోషము లేదు | తండ్రికి దోషం |

**కారణము లేకయే అతిగా బాధపడువాడు నిజమైన వ్యాధిగ్రస్తుడు.**

mulugu.com

## దిక్కులు, దిక్పాలురు వారి వివరములు

| దిక్కులు | దిక్కులను పాలించువారు | దిక్పాలకుల భార్యలు | దిక్పాలకుల వాహనములు | నివసించు పట్టణములు | ధరించు ఆయుధములు |
|---|---|---|---|---|---|
| తూర్పు | ఇంద్రుడు | శచీదేవి | ఏనుగు | అమరావతి | వజ్రము |
| ఆగ్నేయము | అగ్నిహోత్రుడు | స్వాహాదేవి | పొట్టేలు | తేజోవతి | శక్తి |
| దక్షిణము | యముడు | శ్యామలాదేవి | మహిషము | సంయమని | దండము |
| నైరుతి | నైరుతి | దీర్ఘాదేవి | నరుడు | కృష్ణాంగన | కుంతము |
| పడమర | వరుణుడు | కాళికాదేవి | మకరము | శ్రద్ధావతి | పాశము |
| వాయవ్యం | వాయువు | అంజనాదేవి | లేడి | గంధనవతి | ధ్వజము |
| ఉత్తరము | కుబేరుడు | చిత్రలేఖ | గుఱ్ఱము | అలకాపురి | ఖడ్గము |
| ఈశాన్యం | సాంబమూర్తి | పార్వతీదేవి | వృషభము | కైలాసము | త్రిశూలము |

## ఆకస్మిక అదృష్టం, ధన లాభం, పుట్టుమచ్చల ఫలితాలు

పుట్టుమచ్చలు రెండు రకాలు. నల్లరంగు పుట్టుమచ్చలు, ఎరుపురంగు పుట్టుమచ్చలు. శరీర భాగంలో కొన్నిచోట్ల ఈ పుట్టుమచ్చలు ఏర్పడటం వల్ల ధన ప్రాప్తి, అదృష్టం కలుగుతాయని కొందరి నమ్మిక. పుట్టుమచ్చలకు సంబంధించిన శాస్త్రములో కూడా ఎన్నో విధాలుగా ఫలితాలు తెలియజేయబడ్డాయి. ఈ పుట్టుమచ్చలు అదృష్టాన్ని మోసుకొస్తాయని ఎదురు చూడడం నిరాశకు దారి తీస్తుంది. మానవ జీవితంపై ఈ పుట్టుమచ్చల ప్రభావం శూన్యం. కొన్నిచోట్ల ఈ పుట్టుమచ్చలు ఉండడం వల్ల అందంగా కనిపించవచ్చు. ఇది కాదనలేని విషయం. కొన్ని పుట్టుమచ్చలు పెద్దవిగా ఉండి వికారంగా ఉంటాయి. మనిషి అందాన్ని చెడగొడతాయి. అలాంటి వాటిని ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నిర్మూలించడం ఉత్తమం. జీవితంలో అదృష్ట దురదృష్టాలకు ఈ పుట్టుమచ్చలకు ఎంత మాత్రం సంబంధం లేదు.

## శ్రీ వేంకటేశ్వర స్వామివారి వివాహ భోజనం

**ఏ**డేడు పధ్నాలుగు లోకాలు పాలించే భగవంతుడి పెళ్ళి అంటే మాటలు కాదు కదా! స్వామివారి కళ్యాణానికి సకుటుంబ సపరివార సమేతంగా ముప్పది మూడు కోట్ల దేవతలు. హరిబ్రహ్మలు, శిష్యప్రశిష్య సమేతంగాను సప్తఋషులతో సహా సమస్త ఋషిబృందము. ఇలా అందరూ విచ్చేసారు. లెక్కగట్టడం అటు ఉంచి వీరు పెళ్ళి భోజనానికి కూర్చుంటే తిరుమల నుండి శ్రీశైలం వరకు సరిపోయారు. ఇంత మంది విచ్చేసిన లోకనాయకుని పెళ్ళి విందుకు మామూలు గిన్నెలు అవి సరిపోవు కదా? పుష్కరిణిలో అన్నం, దేవ తీర్థంలో కూర, పాపనాశనంలో పప్పు, కుమార ధారలో భక్ష్యాలు, ఆకాశ గంగలో పరమాన్నం, తుంబుర తీర్థంలో చిత్రాన్నం, మిగిలిన తీర్థాలలో ఇతరత్రా వంటకాలు చేశారు. ఇంత గొప్ప వివాహ భోజనం నభూతో నభవిష్యతి. ఈ వివాహ భోజనంలో పాల్గొన్న మహనీయ మహర్షి బృందానికి, సిద్ధ, సాధ్య గణాలకు, సృష్టి కర్త బ్రహ్మకు, పార్వతీ పరమేశ్వరులకు మనఃపూర్వక నమస్సుమాంజలి. ఈ వ్యాసము భక్తితో ఒక్కసారైనా చదివితే ఆ పూటకు భోజనానికి ఇబ్బంది కలగదు.

# సర్పగండము

### కారకాంశలగ్నమందు కేతువున్న నిశ్చయ సర్పగండము

శుభగ్రహ దృష్టిలేని కారకాంశయందు లగ్నాధిపతి లేక-దశమాధిపతి కేతువుతో చేరియున్న అట్టివానికి సర్పగండము నిశ్చయమని జ్యోతిషశాస్త్ర ప్రమాణము-అను వంశికమైన ఈ శాస్త్రవిద్యా పరిశోధనలో కొన్ని వేల జాతకములు పరిశీలించి ఆయా శుభాశుభయోగములు సంభవించుచున్నవా-లేక పుస్తకాల వరకే ఈ యోగాలు పరిమితమా? నిజంగా జాగ్రత్తలు చెప్పవలెనా? చెప్పిబయటపెట్టుట జ్యోతిష్య శాస్త్ర ధర్మమా? ఎంతవరకు చెప్పాలి-ఏది చెప్పకూడదు. దోష పరిహారము ఏమైనా ఉన్నదా- " కారకాంశకు" ప్రాధాన్యతనివ్వాలా? అక్కరలేదా? ఇవన్నీ ఆలోచన జేసి పదిమందికి తెలియజేయబోయే ముందు శాస్త్ర ప్రమాణాన్ని వాస్తవ దృక్పథముతో పరిశీలించాక నిజానిజాలు నిర్ధారణ చేసుకొని తదుపరి కారకాంశ ప్రాధాన్యత గురించి ఓ స్పష్టమైన అభిప్రాయానికి రావచ్చునని భావించాను. అదే దృక్పథంతో కొన్ని వేల జాతకాలు పరిశీలించాను. దివారాత్రములు కష్టించి, అనువంశికమైన ఈ శాస్త్ర పరిశోధనలో నా వంతు కృషిచేశాను. అందులో కారకాంశ ప్రాధాన్యత ఒకటి. కారకాంశకు కచ్చితమైన ప్రాముఖ్యత ఉన్నది. శుభయోగములు-ఆచరణలో పూర్తిగా జరుగుట లేదు. అశుభ యోగాలు మాత్రం జరుగుతున్నాయి. ముఖ్యంగా మారక ప్రస్తావన (మరణం) ఫలితాలు వాస్తవంలో కచ్చితంగా సరితూగుతున్నాయి. ముఖ్య ఫలితాలు చెప్పబోయే ముందు ఈ " కారకాంశ" ను పరిశీలిస్తున్నాను.

1987 మే 14వ తేదీ మధ్యాహ్నం గుంటూరు జిల్లా పేరేచెర్ల గేటువద్ద ఓ యువకుడు (25 సంవత్సరాలు) పాముకాటువల్ల మరణించాడు. కారకాంశలో కేతుగ్రహస్థితిని అనుసరించి సర్పగండముగలదని, అతని తండ్రికి తెలియజేశాను. వారిది (గుంటూరు జిల్లా) నర్సరావుపేట ప్రక్కన గ్రామము-వారిది వ్యవసాయ కుటుంబము. ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వారి సంతానము. కుమార్తెలు ఇద్దరికీ వివాహం అయింది. ఆర్థిక స్థితిలో వెనుకబడి కొడుకుకు వివాహం చేసి తద్వారా వచ్చే కట్నంతో కొడుకుతో వ్యాపారం పెట్టించాలని ఆయన ఉద్దేశ్యము. అదే నాతో కూడా చెప్పినాడు. గొప్ప కుటుంబానికి చెంది,లక్షలు వెచ్చించి గొప్పింటి సంబంధాలు ఆడపిల్లలకు తెచ్చి ఘనంగా వివాహం చేసి, వారి గ్రామములో మంచి పేరు, వంశప్రతిష్ఠ కలిగిన ఆ కుటుంబానికి

కష్టకాలం తరువాత వచ్చే సుఖం కొద్దిదైనా ఎక్కువ సుఖాన్ని ఇస్తుంది.

www.mulugu.com

చెందిన యువకునకు ఓ పదిలక్షలు కట్నం రావడం పెద్ద సమస్యకానేకాదు. అంతటికంటే ఎక్కువే ఇస్తారు. వారి కుటుంబస్థితి వంశప్రతిష్ట అలాంటిది. వివాహానంతరము వ్యాపా రము పెడితే, బాగుంటుందా? ఏ వ్యాపారంలో కలిసివస్తుంది? అని ఆ యువకుని తండ్రి నన్ను అడిగారు. వివాహానంతరము పెట్టే వ్యాపారం గురించి ఇప్పుడు ఎందుకు తదుపరి ఆలోచిద్దాం అని చెప్పాను. వివాహంలో తీసుకొనే కట్నానికి- వ్యాపారానికి సంబంధం ఉంది కనుక ముందే ఆ విషయం చెప్పాలి అని పట్టుబట్టాడు. మా పూర్వీకులు-వారి పూర్వీకులు సన్నిహితులు కావడంతో జాతక పరిశీలన చేయక తప్పలేదు. జాతకంలో ఆయుర్భంగ సూచన ఉన్నది. సూచనను నిశ్చయంగా చెప్పడం పద్ధతి కాదు గనుక (తల్లి తండ్రి ఆయుర్భావం కుమారునికి చెప్పవచ్చు కుమారుని ఆయుర్భావం తల్లి దండ్రులకు చెప్పకూడదు అనువంశిక ఆజ్ఞ) స్పష్టమైన ఫలితం కొరకు కారకాంశను అనుసరించి పరిశీలించి ఫలితం తేల్చిచెప్పాను, వివాహం ఒక సంవత్సరం వాయిదా వేయమని, వాయిదావేయడం జరగని పని, ఈ సంవత్సరం వివాహం చేయాల్సిందేనని పట్టుబట్టాడు ఆయన. నేను ఈ సందర్భముగా ఓ ఆడపిల్ల జీవితం అన్యాయం అయి పోతుందనే ఉద్దేశ్యముతో మీ కుమారుడికి సర్పగండము ఉంది వివాహము ఒక సంవత్సరం వాయిదా వేయడం అవసరము అని చెప్పాను. కారకాంశ యందు కేతువు "శుభదృష్టి లేకయున్నాడు" ఆయన ఆ విషయాన్ని తేలికగా తీసుకొని జ్యోతిష్య శాస్త్రం గురించి చులకనగా మాట్లాడారు. పొలాల్లో తిరిగే మాబోటివాళ్ళకు పాముగండం గాక పిల్లిగండము ఉంటుందా? పాములు కనబడుతుంటాయి, పోతుంటాయి. దాని కోసం పెళ్ళి వాయిదా వేయడం ఏమిటి? వ్యాపారం గురించి అడిగితే పాముగండం, పిల్లిగండం, పెళ్ళి వాయిదా వేయమంటారేమిటి? నేను అడిగిందేమిటి-మీరు చెప్పేదేమిటి? ఇలా చాలాసేపు వాదించారు. చివరకు నేను " సర్పప్రతిష్ఠ" రామేశ్వరంలో చేసి వివాహ ప్రయత్నాలు చేయమని చెప్పాను. సర్పప్రతిష్ఠ **(నాగప్రతిష్ఠ)** తప్పక చేయవలసిందేనని ఖండితంగా చెప్పాను. పెళ్ళి అయిన తర్వాత చేస్తాను. ఇప్పుడు కాదు. కట్నం వస్తేగాని ఏ పనీ మొదలు కాదు. వివాహానికి ముందు సర్పప్రతిష్ఠ చేయనని ఖండితంగా తేల్చిచెప్పాడు. మూడునెలలు తిరగక ముందే వివాహం నిశ్చయం చేశాడు. తన కుమారునికి 12లక్షలు కట్నం, 8 ఎకరములు మాగాణి భూమి, దుగ్గిరాల మండలములో సంబంధము కుదిరింది. ఇద్దరు కుమార్తెలు. ఇతనికి వివాహము నిశ్చయం అయినది, వారి రెండో అమ్మాయితో. నేను పెళ్లి ప్రయత్నాలు వాయిదా వేయమని చెప్పానన్న అసంతృప్తితో కోపంతో కావచ్చు, నాకు శుభలేఖ పంపలేదు. మా బాబాయిగారు గురుసమానులు పూజ్యులు శ్రీ ములుగు శంకర లింగయ్యగారికి శుభలేఖ ఇచ్చారు. నాకు శుభలేఖ పంపని విషయము ఆయన బాబాయి గారితో చెప్పలేదు. నేను కూడా ఆ విషయం ప్రస్తావించలేదు. శుభలేఖలో ముహూర్తం పరిశీలించాను. ఆ ముహూర్తం "దుర్ ముహూర్తంలో" పెట్టారు. (దుర్ముహూర్తం కేతు అధీనకాలము) మనం నిమిత్తమాత్రులం ఈశ్వరేచ్ఛను అనుసరించి ఫలితాలు ఆచరణలోనికి వస్తాయి. 'ఫలాని గ్రహచారేణ సూచయన్తి మనీషిణః' అను సూక్తి మననం చేసుకొన్నాను. పెళ్లిపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గుంటూరు వెళ్ళి పెళ్లి కుమారునికి సూట్లు తీసుకుందామని రాజ్‌దూత్ మోటార్ సైకిల్ మీద గుంటూరు వస్తున్నారు, తండ్రీకొడుకులు. విధి బలీయమైనది. నిజం నిష్ఠూరమైనది. కర్కశధర్మశృంఖలాబద్ధములైన సమవర్తి హస్తములు అస్వాతంత్ర్యములు. కాలముతీరిన వారిని ఉపేక్షించుటకు కాలుడు స్వతంత్రుడుగాదు. కాలభ్రమణమును అనుసరించి తన ధర్మమును నెరవేర్చవలసి యున్నది. మంత్ర-దానఉపహార-ఉపసంహార- హోమ-భక్తి- పూజాదులకు అతీతుడు యముడు. నిశ్చయ నియమములు గలిగినవాడు యముడు.

రాజ్‌దూత్ మోటార్ సైకిల్ మీద వస్తూ పేరేచర్ల వద్ద రైలు గేటు వేయటంతో ఆగిపోయారు. రైలుఇంజను దూరంగా వస్తోంది. మోటార్ సైకిల్ నడుపుతున్న స్థానంలో తండ్రిగారు ఉన్నారు. వెనుకసీటు మీద కొడుకు కూర్చున్నాడు. రైలు ఇంజను శబ్దం పెద్దగా వినిపిస్తోంది. కొన్ని నిమిషాలలో రైలు వెళ్లిపోవటం గేటు తెరవడం జరుగుతుంది. ఇంతలో పైన ఆకాశమార్గంలో ఓ గ్రద్ద పామును వదిలిందో-పాము గ్రద్ద నోటి నుండి విడిపించుకుందో, మొత్తానికి పాము జారి మోటార్ సైకిల్ వెనుక కూర్చొన్న ఈ యువకుని పైన పడింది. పెద్దగా కేకపెట్టి ఆ యువకుడు పామును విదిల్చికొట్టాడు. పాము మోటార్ సైకిల్‌కి కాస్త దూరంగా పడటం జరిగింది. జనం గుమిగూడారు. ఏం జరిగిందో పూర్తిగా అర్థం గాని పరిస్థితి. ఏమైనది అని అడిగితే - దూరంగా తను విదిల్చికొట్టిన పామును చేత్తో చూపించాడు. అప్పటికే అపస్మారకం వచ్చింది. జనం అతణ్ణి వదిలి పామును చూచి తలా ఒక దిక్కుకు తప్పుకున్నారు. కొందరు ధైర్యం చేసి పాము దగ్గరికి వెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. ఇతనికి నోటి నుండి నురుగు వస్తోంది. ఇంతలో పైనుంచి గ్రద్దరావడం పామును నోటకరుచుకొని వెళ్ళిపోవడం జరిగింది. అప్పుడు అర్థమైంది జనానికి పాముపై నుంచి పడిందని, కిందపడ్డప్పటి నుంచి పాము కోసం గద్ద పైన చక్కర్లు కొడుతోందని, క్యాబిన్‌లోని రైల్వేవాళ్ళు చెప్పారు. అటుగా వస్తున్న రాళ్ళు రవాణాచేసే ట్రాక్టర్లో అతనిని ఆస్పత్రికి తరలించారు. హుటాహుటిన హాస్పిటల్ ప్రాంగణంలోనికి చేతుల మీద తీసుకొని వెళుతున్నప్పుడే తలవాల్చేశాడని చెప్పి అతని తండ్రి దీనాతిదీనంగా విలపించాడు.

యే భూతానా మధిపతయో విసిఖాసః కపర్థినః

యే అన్నేషు వివిధ్యంతి-పాత్రేషు పిబతో జనాన్

సర్వభూతముల యందు కరుణ కలిగిన సర్వేశ్వరుడు ఆ యువకుని ఆత్మకు శాంతి చేకూర్చును గాక. మరుజన్మలో దీర్ఘాయువంతుని చేయుగాక. మరల జన్మ పొందిన వానికి-సర్ప వృశ్చిక, తస్కర, విషజ్వరాది భయము లేకుండుగాక, జన్మజన్మాంతర పర్యంతము పరమేశ్వరుడు వానిని కాపాడుగాక.

**ఇంకా మీకు వివరాలు కావాలంటే రాహు-కేతువుల సమస్త ప్రభావాలు అనే పుస్తకం చదవండి. వివరాలకు సంప్రదించండి. వి.జి.యస్. పబ్లిషర్స్, విజయవాడ, 0866-2510202, 2512222.**

## అసురసంధ్య

పగటికి రాత్రికి సంధికాలమే సంధ్యాసమయము. సూర్యాస్తమయం తరువాత రమారమి 45 నిమిషాలు అసురసంధ్య. ఈ సమయంలో శుచి శుభ్రతలతో భగవంతుడిని ప్రార్థించాలి. భోజనం చేయడం నిద్రపోవటం వంటి పనులు చేయరాదు. ఈ సమయంలో పరమేశ్వరుడు కైలాస శిఖరంపై పార్వతీసమేతంగా తాండవము చేస్తాడు. కైలాసమందలి ప్రథమ గణములు భూతకోటి పరవశంతో శివనామాన్ని ఉచ్చరిస్తూ శివ తాండవాన్ని వీక్షిస్తూ మైమరచి ఉంటారు. ముప్పది మూడుకోట్ల దేవతలు బ్రహ్మ విష్ణువులు సైతం వివిధ మంగళ వాయిద్యములను వాయిస్తూ ఆనంద తన్మయత్వంతో శివనర్తనమునకు సహకరిస్తుంటారు. సమస్తమగు ఋషిదైవకోటి కైలాసంలో శివతాండవ వీక్షణానందజనిత తన్మయత్వంతో ఉన్న ఈ సమయంలో అసుర శక్తులు విజృంభించి జనులను బాధిస్తాయి. అందుకే అసుర సంధ్యాసమయంలో వేళకాని వేళ ఆకలి, నిద్ర, బద్ధకం వంటివి బాధిస్తాయి. ఈ వికారాలకు లోనైతే ప్రతికూల ఫలితాలు కలుగుతాయి. అలాగాక పరమేశ్వర ధ్యానంతో సంధ్యాసమయాన్ని గడపడం వల్ల అనుకూల ఫలితాలు సిద్ధిస్తాయి.

## హరిః ఓం

వేద గానమునకు తొలుత **" శ్రీ గురుభ్యో నమః " " హరిః ఓం"** అని గురువును శ్రీహరిని స్మరించడం సాంప్రదాయం. ఇందుకు సంబంధించిన కథ ఒకటి ప్రచారంలో ఉంది. వైకుంఠధామంలో పాల సముద్రముపై శేషపానుపు మీద శ్రీ మహావిష్ణువు యోగనిద్రామగ్నుడై విలాసముగా లక్ష్మీదేవి పాద సంవాహనము చేస్తుండగా, తన నాభి కమలము నుండి జన్మించిన బ్రహ్మను స్మరించాడు. అప్పటికి బ్రహ్మగారికి పసిప్రాయం అవడం వలన పద్మపుతూడును ఆధారం చేసుకొని చిన్నగా ప్రాకి విష్ణుమూర్తి ముందు నిలిచాడు. చిన్నారి బ్రహ్మదేవునికి మాటలు నేర్పడానికి ఆదినారాయణుడు **'ఓం'** కారం పలికించడానికి ప్రయత్నించాడు. బ్రహ్మ **'ఓం'** కార నాదాన్ని పలుక లేక తత్తరపాటు పడగా "హరిహరి" అంటూ తన నామాన్ని పలికించాడు. అంతటి సృష్టికర్తయైన బ్రహ్మగారి నోటినెంట తొలుతగా వచ్చినది **'హరిఃఓం'** అనే పదం కనుక, ఆది బ్రాహ్మణుడైన బ్రహ్మ ప్రీత్యర్థం వేద పఠనానికి ముందు **'హరిఃఓం'** అనడం సాంప్రదాయం అయింది.

## పాపాలు హరించే వివిధ పుష్పార్చన

పద్మాలతో పూజించిన పరనింద చేసిన దోషము, తెల్లజిల్లేడుతో చేసిన పుష్పార్చన వలన పరస్త్రీగమన దోషము, శివ మల్లి పుష్పార్చన వలన తల్లిదండ్రులను నిందించిన పాపము, నల్ల ఉమ్మెత్త పూలతో పూజించిన వాగ్దాన భంగదోషము, గన్నేరు పూలతో పూజించిన అన్యాయార్జిత ద్రవ్య దోషము, బంగారు మారేడు దళముతో అర్చించిన అపాత్రదాన దోషము, తుమ్మి పూలతో పూజించిన మిత్రద్రోహము చేసిన పాపము, మారేడు దళార్చన స్త్రీ, శిశు, గో హత్యాది మహా పాపమును హరిస్తాయి. పాపము చేసి ఇట్టి పుష్పార్చన చేయమని భావం కాదు. చేసిన తప్పిదమును మన్నించమని భక్తితో పశ్చాత్తాప హృదయంతో పరమేశ్వరారాధన చేయడం వలన కలిగే మహత్యాన్ని వివరించడమే అంతరార్థము.

## యుగాదులు

కార్తీక శుక్ల నవమి – కృతయుగాది
వైశాఖ శుక్ల తృతీయ – త్రేతాయుగాది
మాఘ బహుళ అమావాస్య – ద్వాపరయుగాది
భాద్రపద బహుళ త్రయోదశి – కలియుగాది

## సమస్త వాస్తు దోష పరిహార తంత్రము

*దోషము పారద్రోలి – సౌఖ్యములు పొందుటకు గణపతి స్థాపన గొప్ప ప్రక్రియ – వాస్తు దోషము*



*వున్న దిక్కు నందు, గణపతిని స్థాపించినా ఆ దిక్పాలుడు అనుకూలుడై వాస్తు దోషమును ఇవ్వడు. ఖరీదయిన భవంతులను పగులగొట్టి నష్టపోక– గణపతి స్థాపన చేసి సౌఖ్యము పొందగలరు. అంగుష్ట ప్రమాణం కలిగిన గణపతి ప్రతిమను, వేప లేక మారేడు, గంధము, జిల్లేడు వేరులతో ఏదేని ఒక దానిని ఉపయోగించి పుష్కర దినమున ముందుగా గణపతి ప్రతిమను చెక్కించి దోషమున్నదని నిర్ణయించిన దిక్కునందుంచవలెను. ముందుగా షోడశోపచార పూజ చేయవలెను. ప్రతిదినము పటికబెల్లం – అటుకులు నివేదన పెట్టవలెను. దీనికి సమయం కేవలం ఐదు నిమిషములు మాత్రమే. అనారోగ్య నివారణకు– విద్యాభివృద్ధికి – గంధపుచెక్కతో చేసిన ప్రతిమ, ఋణబాధ నివారణకు, ఆరోగ్యమునకు – స్త్రీల ఆరోగ్యానికి – వేపచెక్కతో, ఆకస్మిక ఉపద్రవ నివారణ, ధనాకర్షణ, అభివృద్ధి, శత్రువులపై విజయం, సమస్త అరిష్టాలు తక్షణం పోవడానికి తెల్ల జిల్లేడు వేరులో గణపతి ప్రతిమ చెక్కించి స్థాపించవలెను. ఇందువల్ల నిస్సంశయముగా వాస్తుదోష పరిహారమై యజమాని సౌఖ్యము నొందగలడు.*

### నామ నక్షత్రం, రాశి, గణం, జంతువులు, నాడి తెలుసుకొను చక్రము

| పేరు-మొదటి అక్షరం | నక్షత్రం-రాశులు | గణ | జంతువు | నాడి |
|---|---|---|---|---|
| చూ చే చో లా | అశ్విని 4పా మేషం | దేవ | గుర్రం | ఆది |
| లీ లూ లే లో | భరణి 4పా మేషం | మను | ఏనుగు | మధ్య |
| ఆ ఈ ఊ ఏ | కృత్తిక 1పా మేషం 2-3-4 పా వృషభం | రాక్షస | మేక | అంత్య |
| ఓ వా వీ వూ | రోహిణి 4పా వృషభం | మను | పాము | అంత్య |
| వే వో కా కీ | మృగశిర 1-2 పా వృషభం 3-4 పా మిథునం | దేవ | పాము | మధ్య |
| కూ ఖం జ్ఞ ఛ | ఆరుద్ర 4పా మిథునం | మను | కుక్క | ఆది |
| కే కో హా హి | పునర్వసు 3పా మిథునం 4వ పా కర్కాట | దేవ | పిల్లి | ఆది |
| హూ హే హో డా | పుష్యమి 4పా కర్కాటకం | దేవ | మేక | మధ్య |
| డీ డూ డే డో | ఆశ్లేష 4పా కర్కాటకం | రాక్షస | పిల్లి | అంత్య |
| మా మీ మూ మే | మఘ 4పా సింహం | రాక్షస | ఎలుక | అంత్య |
| మో టా టీ టూ | పుబ్బ 4పా సింహం | మనుష్య | ఎలుక | మధ్య |
| టే టో పా పి | ఉత్తర 1పా సింహం 2-3-4పా కన్య | మను | గోవు | ఆది |
| పూ ష ణ ఠ | హస్త 4పా కన్య | దేవ | దున్న | ఆది |
| పే పో రా రి | చిత్త 1-2పా కన్య 3-4పా తుల | రాక్షస | పులి | మధ్య |
| రూ రె రో తా | స్వాతి 4పా తుల | దేవ | దున్న | అంత్య |
| తీ తూ తే తో | విశాఖ 3పా తుల 4పా వృశ్చిక | రాక్షస | పులి | అంత్య |
| నా నీ నూ నె | అనూరాధ 4పా వృశ్చిక | దేవ | లేడి | మధ్య |
| నో యా యీ యు | జ్యేష్ఠ 4పా వృశ్చికం | రాక్షస | లేడి | ఆది |
| యే యో భా భీ | మూల 4పా ధనుస్సు | రాక్షస | కుక్క | ఆది |
| భూ ధ ప ఢా | పూర్వాషాఢ 4పా ధనుస్సు | మను | కోతి | మధ్య |
| భే భో జా జి | ఉత్తరాషాఢ 1వపా ధనుస్సు 2-3-4పా మకరం | మను | ముంగిస | అంత్య |
| జూ జె జో ఖ | అభిజిత్ మకరం | - | - | - |
| ఖ ఖు ఖీ ఖో | శ్రవణం 4పా మకరం | దేవ | కోతి | అంత్య |
| గా గీ గూ గే | ధనిష్ఠ 1-2 పా మకర 3-4 పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| గో సా సీ సూ | శతభిషం 4పా కుంభం | రాక్షస | గుర్రం | ఆది |
| సే సో దా ది | పూ॥భాద్ర 1-2-3 పా కుంభం 4వ పా మీనం | మను | సింహ | ఆది |
| దూ ఞ ఝ థా | ఉ॥భాద్ర-4పా మీనం | మను | గోవు | మధ్య |
| దే దో చా చి | రేవతి 4పా మీనం | దేవ | ఏనుగు | అంత్య |

## శ్రీ విజయనామ సంవత్సరం కర్తరీ నిర్ణయం

శ్రీ విజయనామ సంవత్సర చైత్ర బహుళ చతుర్దశి బుధవారం అనగా 8.5.2013 నుండి వైశాఖ బహుళ చవితి 28.5.2013 మంగళవారం వరకు. వాస్తుకర్తరీ 28.5.2013 మంగళవారం నాడు ఈ కర్తరీ త్యాగము అగును. ఈ కర్తరీ సమయంలో శంకుస్థాపన, గృహనిర్మాణ పనులు, గృహ ప్రవేశములు నిషిద్ధము.

## మౌఢ్యమి నిర్ణయం (మూఢమి)

**శుక్రమౌఢ్యమి - (ఫిబ్రవరి 22 - ఏప్రిల్ 23 వరకు)** శ్రీ నందననామ సంవత్సరములో 22.02.2013 శుక్రవారం నుండి శ్రీ విజయనామ సంవత్సర చైత్ర శుద్ధ ద్వాదశి 23.04.2013 మంగళవారం వరకు శుక్ర మౌఢ్యమి. 23.04.2013 నాడు శుక్రమౌఢ్యమి త్యాగమగును. ఈ శుక్రమౌఢ్యమి కారణంగా దేశారిష్ట సంఘటనలు జరుగుతాయి. జల ఉపద్రవాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవం. శాంతిభద్రతల విషయంలో జాగ్రత్తలు అవసరం.

**గురుమౌఢ్యమి- (జూన్ 05-జూలై 04 వరకు)**శ్రీ విజయనామ సంవత్సరములో తేది 05.06.2013 బుధవారం నుండి 04.07.2013 గురువారం వరకు గురుమౌఢ్యమి. 04.07.2013 నాడు గురుమౌఢ్యమి త్యాగమగును.

**శుక్రమౌఢ్యమి- (05.01.2014 - 17.01.2014 వరకు)** శ్రీ విజయనామ సంవత్సర తేది 05.01.2014 ఆదివారం నుండి శ్రీ విజయనామ సంవత్సర పుష్య బహుళ పాడ్యమి 17.01.2014 శుక్రవారం వరకు శుక్రమౌఢ్యమి. 17.01.2014 నాడు శుక్రమౌఢ్యమి త్యాగమగును.


mulugu.com

## సరస్వతీ నదీ పుష్కరాలు (31.05.2013 నుండి 11.06.2013 వరకు)

**పుష్కర నిర్ణయము –** శ్రీ విజయనామ సంవత్సర వైశాఖ బహుళ సప్తమి 31.05.2013 శుక్రవారం రా.11.54 ని॥లకు గురువు, మిథునరాశి ప్రవేశముచే సరస్వతీనదీ పుష్కరములు ప్రారంభమగును. 31.05.2013 నుండి 11.06.2013 వరకు సరస్వతీ నదీ పుష్కరములు జరుగును. (12 రోజులు). ఈ పుణ్య దినములలో సరస్వతీనదీ స్నానమాచరించుట, పితృదేవతలకు పిండప్రదానములు, దానధర్మములు చేయుట మంచిది. సరస్వతీనదీ తీర ప్రాంతముల వారికి శుభకార్యములు నిషిద్ధము.

**మకరసంక్రమణ పుణ్యకాలం –** శ్రీ విజయనామ సంవత్సర పుష్యశుద్ధ చతుర్దశి మంగళవారం అనగా 14.01.2014 నాడు మ.గం.1.12 ని॥లకు శ్రీ సూర్యభగవానుడు (రవి) ఉత్తరాషాఢ నక్షత్రం ద్వితీయ పాదం, మకరరాశిలో ప్రవేశించుటచే మకరసంక్రమణం. ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభమగును. 14.01.2014 మంగళవారం మకరసంక్రాంతి రోజున మన పితృదేవతలకు శక్తికొలది శాస్త్రానుసారంగా తృప్తి చేయుట చెప్పదగిన సూచన.

## శ్రీ విజయనామ సంవత్సర గ్రహణములు 2013-2014

### 25.04.2013 గురువారం పాక్షిక చంద్రగ్రహణం -

శ్రీ విజయనామ సంవత్సర చైత్ర పూర్ణిమ అనగా 25.04.2013 గురువారం నాడు తులారాశిలో, స్వాతినక్షత్రంలో రాహుగ్రస్త పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడును. ఈ గ్రహణము యూరప్, ఆఫ్రికా, ఆసియా, మరియు ఆస్ట్రేలియాలో కనిపించును. భారతదేశములో గ్రహణ ముగింపు సమయంలో అత్యంత కాంతివిహీనంతో చంద్రుడు దర్శనమిస్తాడు. (రాత్రి గం॥11.31 ని॥ల నుండి ఆంగ్ల తేదీల ప్రామాణిక ప్రకారం 26.04.2013 శుక్రవారం తె.03.43 ని॥ల) వరకు ఉంటుంది. ఆఫ్రికా, ఆసియా కాలమాన ప్రకారం 25.04.2013 మధ్యాహ్నం గం.03.54 ని॥ల నుండి, మ.గం.4.21 ని॥ల వరకు కనిపించును.

### 10.05.2013 శుక్రవారం సంపూర్ణ సూర్య గ్రహణం -

శ్రీ విజయనామ సంవత్సర వైశాఖ అమావాస్య 10.05.2013 శుక్రవారం నాడు కేతుగ్రస్త సంపూర్ణ సూర్యగ్రహణం. ఈ గ్రహణం కృత్తిక నక్షత్రం, మేష రాశిలో ప్రారంభమై వృషభరాశిలో ముగుస్తుంది. నార్త్ ఆస్ట్రేలియా, సోలోమోన్, ఇస్‌లాండ్, మరియు సెంట్రల్ పసిఫిక్ దేశాలలో సా.గం.5.30 ని॥ల నుండి రా. గం.9.19 ని॥ల వరకు కనిపించును. భారతదేశములో ఈ గ్రహణం కనబడదు.

### 18.10.2013 శుక్రవారం నాడు ప్రచ్ఛన్న చంద్రగ్రహణం -

శ్రీ విజయనామ సంవత్సర ఆశ్వీయుజ పౌర్ణమి నాడు అనగా 18.10.2013 శుక్రవారం నాడు కేతుగ్రస్త ప్రచ్ఛన్న చంద్రగ్రహణం.మేషరాశిలో ఈ గ్రహణం సంభవించును. భారతదేశములో రా.గం.3.17 ని॥ల నుండి ఆంగ్ల తేదీల ప్రామాణిక ప్రకారం 19.10.2013 శనివారం ఉ.గం.7.22 ని॥ల వరకు గ్రహణ ప్రభావం ఉంటుంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా మరియు ఆసియా ప్రాంతాలలో 18.10.2013 మధ్యాహ్నం గం.03.50 ని॥ల నుండి రాత్రి గం.8.49 ని॥ల వరకు ఈ గ్రహణం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ గ్రహణ ప్రభావం వల్ల ఆఫ్రికా, యూరప్‌లకు ప్రతికూల కాలం.

### 03.11.2013 ఆదివారం పాక్షిక సూర్య గ్రహణం -

శ్రీ విజయనామ సంవత్సర ఆశ్వీయుజ అమావాస్య 03.11.2013 ఆదివారం నాడు పాక్షిక సూర్యగ్రహణం. ఈ గ్రహణం స్వాతి నక్షత్రం, తులారాశిలో సంభవించును. ఈస్టర్న్ అమెరికా సదరన్ యూరప్, ఆఫ్రికా, అట్లాంటిక్ దేశాలలో ఉ.గం.7.05 ని॥ల నుండి ఉ.గం.10.27 ని॥ల వరకు ఈ గ్రహణం కనిపించును. భారతదేశములో ఈ గ్రహణం కనబడదు.

**గమనిక –** గ్రహణములు ఏ నక్షత్రములో సంభవించినా, ఏ రాశిలో సంభవించినను 27 నక్షత్రముల వారు, 12 రాశులవారు గ్రహణం కనిపించినా, కనిపించకపోయినా శివాలయంలో సర్పసూక్తసహిత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించుకోవడం చెప్పదగిన సూచన.

## ఆకాశ దీప ప్రారంభం

కార్తీక శుద్ధ పాడ్యమి నుండి నెలపొడవునా... ఆకాశ దీపంను వెలిగిస్తారు. పూర్వం ప్రతి ఇంటి ముందు స్తంభమును ఏర్పరచి ఆ స్తంభమున ఆకాశదీపం వెలిగించేవారు. ప్రస్తుతం దేవాలయములలో మాత్రమే ఆకాశదీపంను ఉంచుతున్నారు. గృహస్తువులు ఇంటియందు సాయంత్రవేళ గడపలకు ఇరుప్రక్కల వెలుగుతున్న దీపపు ప్రమిదలను ఉంచుతారు. ఈ విధంగా నెలపొడవునా దీపారాధన చేయడం వలన లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది. ఈ సంవత్సరం 2013 నవంబరు 04 వ తేదీ నుండి డిసెంబరు 02 వ తేదీ వరకు ఆకాశ దీప వ్రతమును ఆచరించవలసి ఉన్నది.

## విశిష్ట కార్తీక మాసం

కార్తీకమాసం ఎంతో పవిత్రమైనటువంటిది. దీనికి హరిహర మాసమని పేరు. ఈ మాసమున చేసే విష్ణు పూజ, శివ పూజలు రెండూ విశేష ఫలదాయకాలు కావడమే ఇందుకు కారణం. ఈ మాసమునకు కార్తీక దామోదరుడు అధిష్టాన దేవత. ఈ మాసములో చేసే స్నానం,



mulugu.com

పూజ, దీపారాధన, తులసీ పూజ, విశేషించి ఉసిరిక చెట్టుకు చేసే ప్రదక్షిణలు మంచి ఫలితాలను సంప్రాప్తింప చేస్తాయి. కార్తీక మాసం నెలపొడవునా.. చన్నీటి స్నానం చేయడం వలన గ్రహ పీడలు తొలగుతాయి. ఈ నెల పొడవునా దైవ సన్నిధిలో దీపారాధన చేయడం వలన ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుంది. ఉసిరిక చెట్టుకు ప్రదక్షిణలు చేయడం వలన విష్ణుప్రీతి కలుగుతుంది. ఉదయం నుండీ సాయంత్రం వరకు ఉపవసించి శివార్చన చేసి భోజనం చేసే పద్ధతిని నక్త వ్రతమంటారు. ఈ నక్త వ్రతమును ఈ మాసమున శైవులు (శివభక్తులు) విశేషంగా ఆచరిస్తారు. ఈ మాసమున గంగాది తీర్థములలో స్నానం చేయడం, తీర్థ యాత్రలు చేయడం మహత్తర కార్యాలు. అన్నదానానికి ప్రాశస్త్యం కలిగినటువంటి మాసంగా కూడా చెప్పవచ్చును. ఈ నెలపొడవునా గోపూజ చేయడం వలన ఐశ్వర్య సంవృద్ధి కలుగుతుంది. ఈ మాసమున శివపార్వతీ కళ్యాణం చేయించడం ఎంతో పుణ్య ఫలదాయకం. ఇంతటి మహిమాన్వితమైన విశిష్టమైన కార్తీక మాసం ఈ సంవత్సరం 2013 నవంబరు 04 వ తేదీ నుండి ప్రారంభమై డిసెంబరు 02 వ తేదీ వరకు ఉన్నది.

## అక్షయ ఫలప్రద తిథులు

- శ్రావణ పౌర్ణమి రోజు హయగ్రీవ సాలగ్రామమును పూజించినా, హయగ్రీవ స్తోత్రము చదివినా జ్ఞాన వృద్ధి కలుగుతుంది.
- జ్యేష్ఠ పౌర్ణమినాడు తిలలు దానం ఇవ్వడం వలన అశ్వమేధయాగ ఫలము లభిస్తుంది.
- పూర్వాషాఢ నక్షత్రముతో కూడిన ఆషాఢ పౌర్ణమినాడు అన్న పానాదులు దానం చేయడం వలన అక్షయముగా అన్న పాన వృద్ధి కలుగుతుంది.
- సోమవారంతో కూడిన అమావాస్య, ఆదివారముతో కూడిన సప్తమి, మంగళవారంతో కూడిన చవితి, బుధవారంతో కూడిన అష్టమి ఈ నాలుగు సూర్యగ్రహణ తుల్యములు, ఈ రోజులలో చేసే స్నాన దానాదులు అక్షయం అవుతాయి. ఈ యోగము ఉదయము ఉండేటట్లు జాగ్రత్త వహించాలి.
- ఏకాదశి, ద్వాదశి తిథిద్వయంతో శ్రవణా నక్షత్రం కూడిన దానిని 'విష్ణుశృంఖల'మంటారు. ఈ రోజు ఉపసించిన పాపక్షయం అవుతుంది.
- పుష్య శుద్ధ అష్టమి బుధవారంతో కూడిననాడు భరణి, ఆరుద్ర, రోహిణి నక్షత్రములు ఉండిన బహుపుణ్య ఫలప్రదము. ఆ రోజు జపతప హోమబ్రాహ్మణ భోజనాదులు చేయడానికి ప్రశస్తము.
- మంగళవారంతో కూడిన అమావాస్య గంగాస్నానం చేయడం వలన వెయ్యిగోవులు దానం చేసిన ఫలితం లభిస్తుంది.
- రోహిణీ నక్షత్రం బుధవారం వైశాఖ శుద్ధ తదియ అయిన అమోఘ ఫలదాయకము ఆ రోజు చేసే కొద్దిపాటి పుణ్యం కూడా అక్షయమవుతుంది.
- సోమవారం పగలు పౌర్ణమి ఘడియలలో మౌనంగా స్నానం చేసిన – వెయ్యిగోవులు దానం చేసిన ఫలితం లభిస్తుంది.
- ఆదివారం సూర్యగ్రహణం, సోమవారం చంద్రగ్రహణం అయిన దానిని చూడామణి యోగం అంటారు. ఆ గ్రహణ సమయంలో చేసే దానం ఇతర వారాలలో గ్రహణం నాడు చేసిన దానికి కోటి గుణితం అవుతుంది.
- సర్వకాల సర్వావస్థలలోను దానం ప్రశస్తమైనది. కర్ణుని దాన కర్ణునిగా నేటికీ మనం గుర్తు చేసుకుంటాము. వామనునకు మూడు అడుగులు దానం ఇచ్చిన బలి చక్రవర్తి ఖ్యాతి నేటికి మాయక దాన ఫల ప్రభావాన్ని నిరూపిస్తున్నాయి.

## సౌభాగ్యవృద్ధి కారకాలు

- చైత్ర శుద్ధ తదియనాడు గౌరీదేవిని పూజించిన సౌభాగ్య వృద్ధి కలుగుతుంది.
- మంగళ గౌరీ వ్రతము ఆచరించినవారికి పార్వతీదేవి కరుణాకటాక్షం వలన మాంగల్యబల పుష్టి కలుగుతుంది.
- కార్తీక మాసములో శివకేశవుల ఎదుట రంగవల్లులు తీర్చిదిద్దిన ఏడు జన్మల వరకు తరగని సౌభాగ్యం కలుగుతుంది.
- భాద్రపద శుక్లపక్ష అష్టమి దూర్వాష్టమి ఈ రోజు గరికను పూజించిన సౌభాగ్యవృద్ధి కలుగుతుంది. (జ్యేష్ఠ, మూల నక్షత్రములు లేకుండునట్లు జాగ్రత్త వహించండి.)
- చిత్తా నక్షత్రముతో కూడిన చైత్ర పూర్ణిమనాడు చిత్ర వస్త్రములు దానము చేయడం వలన సౌభాగ్య వృద్ధి కలుగుతుంది.
- ఎల్లవేళలా పాపిట సింధూరం ధరించుట వలన అక్షయ సౌభాగ్యం కలుగుతుంది.
- ఆశ్వీయుజ శరన్నవరాత్రులు శ్రద్ధాభక్తులతో అమ్మవారికి కుంకుమార్చన చేసిన వారికి పసుపు కుంకుమలకు లోటు ఉండదు.
- నిత్యం తులసికి ప్రదక్షిణలు చేయటం, అరుంధతి నక్షత్రమునకు నమస్కరించడం, మంగళగౌరీపూజ చేయడం వలన సౌభాగ్య సిద్ధి కలుగుతుంది.




mulugu.com

# రుద్రాక్ష స్వరూపములు - ధారణ


సర్వదేవతలకు ప్రియమైన రుద్రాక్ష గోళాకారము కలిగిన ఫలము యొక్క విత్తనము. దీనికి ఒక వైపు నుండి రెండో వైపునకు ప్రకృతి సిద్ధమైన ధారలుంటాయి. ఈ ధారలనే ముఖములంటారు. రుద్రాక్ష ముఖాల సంఖ్య దానిమీద ఏర్పడే ధారలను బట్టి వివిధ రకాలుగా పేర్కొనబడ్డాయి. రుద్రాక్ష మహిమ, ప్రభావము మరియు గుణములు వాటి ముఖసంఖ్య ఆధారంగా తెలుపుతూ, ఒక్కొక్క తరహా రుద్రాక్షని ఒక్కొక్క దేవతా స్వరూపానికి ప్రతీకగాను; ఒక్కొక్క అద్భుతగుణం ఉన్నట్లు మన పురాణ గ్రంథాలలో చెప్పబడినది.

**ఏకముఖి రుద్రాక్ష (1)**




ఏకముఖి రుద్రాక్ష అనగా ఒకే ఒక ముఖముగల రుద్రాక్ష. దీనికి ఒకే ఒక ధార ఉంటుంది. ఏకముఖ రుద్రాక్ష సాక్షాత్తు పరమశివుని యొక్క ప్రతిరూపము. ఏకముఖ రుద్రాక్ష మహత్తు, శక్తిని వర్ణింప సాధ్యము కాదు. ఇది సాక్షాత్తూ శివుని స్వరూపానికి ప్రతీక కాన, దీనిని ధరించినవారికి, కలిగియున్నవారికి ఏ విషయములోను కొరత ఉండదు. భక్తి ముక్తి రెండూ పొందవచ్చును. వ్యక్తి వికాసం, జ్ఞాన సమృద్ధి, సంపద సమకూరుతాయి. బ్రహ్మహత్యాది పాతకములు దూరమగును. సర్వ ఉపద్రవములు తొలగిపోయి, సర్వ మనోవాంఛలు తీరును. శారీరక, మానసిక రోగములన్నింటి నుంచి విముక్తి కలిగించును. పదోన్నతి సంఘములో పేరుప్రతిష్ఠలు ఇనుమడింపజేయును. ఈ రుద్రాక్ష పూజింపబడు గృహము లక్ష్మీ నివాసము.

**ద్విముఖి రుద్రాక్ష (2)**




ద్విముఖి రుద్రాక్ష అనగా రెండు ముఖముల రుద్రాక్ష. దీనికి రెండు ధారలుంటాయి. ఇది అర్ధనారీశ్వర స్వరూపానికి సంకేతం. శివభక్తులకు ఈ రుద్రాక్ష ధరించుట చాలా అనుకూలమైనది. దీనిని ధరించుట వలన చెడు కోర్కెలను నశింపచేసి మనస్సుకు ఏకాగ్రత, మానసిక శాంతి, తత్త్వజ్ఞానము పెంపొందించును. సర్వపాప హరణము గావించి మోక్షము మరియు వైభవములు కలుగజేయును.

**త్రిముఖి రుద్రాక్ష (3)**




త్రిముఖి రుద్రాక్ష అనగా మూడు ముఖముల రుద్రాక్ష. దీనికి మూడు ధారలుంటాయి. ఇది బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపము. దీనిని ధరించుట వలన మృత్యుభయముండదు. ఇష్టదేవతకు ప్రీతిపాత్రులగుదురు.

**చతుర్ముఖి రుద్రాక్ష (4)**




చతుర్ముఖి రుద్రాక్ష అనగా నాలుగు ముఖముల రుద్రాక్ష. దీనికి నాలుగు ధారలుంటాయి. ఇది బ్రహ్మదేవుని స్వరూపము. చతుర్ముఖి రుద్రాక్షధారులు సృష్టికర్తయైన బ్రహ్మదేవుని కృపకు పాత్రులగుదురు. ఈ రుద్రాక్షను కుడిచేతికిగాని, శిఖయందు గాని ధరించవలెనని అగ్ని పురాణం చెబుతున్నది. దీనిని ధరించినచో గ్రహణశక్తిని బాగా పెంపొందించును. మానసిక రుగ్మతలను తగ్గించును. విద్యార్థులకు బాగా ఉపయోగపడును.

**పంచముఖి రుద్రాక్ష (5)**




పంచముఖి రుద్రాక్ష అనగా అయిదు ముఖముల రుద్రాక్ష. దీనికి అయిదు ధారలుంటాయి. ఇది శివుడి స్వరూపముగా భావించే కాలాగ్ని రుద్రుడు. ఇది పంచభూతముల రూపము. దీనిని ధరించినవారు శివుని కృపను పరిపూర్ణముగా పొందగలరు.

**షణ్ముఖి రుద్రాక్ష (6)**




షణ్ముఖి రుద్రాక్ష అనగా ఆరు ముఖముల రుద్రాక్ష. దీనికి ఆరు ధారలుంటాయి. ఇది స్కందునితో సమానము. ఇది కార్తికేయ (కుమారస్వామి) స్వరూపము. దీనిని ధరించిన బ్రహ్మహత్యాది పాపములు దూరమగును. సర్వసుఖములు ప్రాప్తించును. టి.బి., రక్తపోటు (బ్లడ్‌ప్రెషర్), ఆస్త్మా, గ్యాస్ట్రబుల్ వంటి జబ్బుల నుండి కాపాడుతుంది. అంతేకాక జ్ఞానాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి కలుగును. విద్యార్థులకు చాలా ఉత్తమమైనది.

**సప్తముఖి రుద్రాక్ష (7)**



సప్తముఖి రుద్రాక్ష అనగా ఏడు ముఖములు గల రుద్రాక్ష. దీనికి ఏడు ధార లుంటాయి. సప్తముఖి రుద్రాక్ష లక్ష్మీ స్వరూపమనియు, సప్తర్షుల స్వరూపమనియు చెప్పబడినది. దీనిని ధరించినవారు లక్ష్మీ కటాక్షమును పొందినవారై వ్యాపార ఉద్యోగములందు ఉన్నత స్థానమును పొందెదరు.

**అష్టముఖి రుద్రాక్ష (8)**




అష్టముఖి రుద్రాక్ష అనగా ఎనిమిది ముఖముల రుద్రాక్ష. దీనికి ఎనిమిది ధారలుంటాయి. ఇది ప్రమథ గణాధిపతి విఘ్నేశ్వరుని స్వరూపము. దీనిని ధరించినవారికి సకల కార్యములందు పూర్ణ ఫలితము లభించును. తలపెట్టిన కార్యములు నిర్విఘ్నముగా పూర్తి చేయగలరు. శక్తిసామర్థ్యములు, బుద్ధి పెంపొందును.

మానవుల పాపాలు దగ్ధం చేయడానికే భగవంతుడు గోవును సృష్టించాడు.




mulugu.com

### నవముఖి రుద్రాక్ష (9)




నవముఖి రుద్రాక్ష అనగా తొమ్మిది ముఖముల రుద్రాక్ష. దీనికి తొమ్మిది ధారలుంటాయి. నవముఖి రుద్రాక్ష దుర్గా స్వరూపమునకు ప్రతీక. ఇది అరుదుగా లభించే రుద్రాక్ష. ఈ రుద్రాక్ష ధారణ వలన దుర్గాదేవి కృపకు పాత్రులగుదురు దీనిని ధరించిన మృత్యుభయము పోయి సర్వసుఖములు అనుభవింతురు. ఈ రుద్రాక్ష అత్యంత ఫలదాయకము మరియు శుభప్రదము అయినది. ఆత్మబలము పెంపొందించి ఆరోగ్యముగా నుంచును.

### దశముఖి రుద్రాక్ష (10)




దశముఖి రుద్రాక్ష అనగా పది ముఖముల రుద్రాక్ష. దీనికి పది ధారలుంటాయి. ఇది అరుదుగా లభించే రుద్రాక్ష. ఇది జనార్ధనుడైన విష్ణుమూర్తి స్వరూపము. దీనిని ధరించినవారికి సమస్త మానసిక రుగ్మతలు తొలగిపోయి జ్ఞానము, ఆత్మశక్తి, కార్య కుశలత పెంపొందును. రాజకీయ రంగమున పేరు ప్రతిష్ఠలు పెరుగును.

### ఏకాదశముఖి రుద్రాక్ష (11)




ఏకాదశముఖి రుద్రాక్ష అనగా పదకొండు ముఖముల రుద్రాక్ష. దీనికి పదకొండు ధారలుంటాయి. ఇది శివ స్వరూపమైన ఏకాదశ రుద్రరూపానికి ప్రతీక. ఇదికూడా అరుదుగా లభించే రుద్రాక్ష. ఎవరికైతే ఏకముఖి రుద్రాక్ష లభించదో అట్టివారు ఏకముఖి స్థానములో దీనిని ధరింపవచ్చును. వారి గృహము ఎల్లవేళలా సంతోషముతో యుండి వారి కుటుంబ సభ్యులు కూడా సమాజంలో గౌరవింపబడుదురు. దీనిని శిఖయందు ధరించిన వెయ్యి అశ్వమేధ యాగములు చేసిన ఫలము, చంద్రగ్రహణ సమయంలో దానము చేసిన పుణ్యప్రాప్తి లభించును.

### ద్వాదశముఖి రుద్రాక్ష (12)




ద్వాదశముఖి రుద్రాక్ష అనగా పన్నెండు ముఖముల రుద్రాక్ష. దీనికి పన్నెండు ధారలుంటాయి. ఇది ప్రపంచము నందలి అంధకారమును పారద్రోలి సమస్త ప్రాణికోటి మనుగడకు ఆధారమైన సూర్యభగవానుని స్వరూపానికి ప్రతీక. దీనిని ధరించిన సూర్యకృపను పొందినవారై తేజస్సు కలిగి, వారి అదృష్టము సూర్యకాంతివలె ప్రకాశించును. దీనిని ధరించినవారు మిక్కిలి గౌరవింపబడి ఎల్లవేళలా సంతోషముగా యుందురు.

### త్రయోదశముఖి రుద్రాక్ష (13)




త్రయోదశముఖి రుద్రాక్ష అనగా పదమూడు ముఖముల రుద్రాక్ష. దీనికి పదమూడు ధారలుంటాయి. త్రయోదశముఖి రుద్రాక్ష దేవతల రాజైన ఇంద్రుని స్వరూపానికి ప్రతీక. -అందువలన ఈ రుద్రాక్ష ధరించిన వారిపై అందరి దేవతల కృపా కటాక్షములు లభించును. ఇంద్రుడు ప్రధాన దేవత అయినందువలన ఈ రుద్రాక్ష ధరించిన వారి కోరికలు ఫలించును.

### చతుర్దశముఖి రుద్రాక్ష (14)



చతుర్దశముఖి రుద్రాక్ష అనగా పద్నాలుగు ముఖముల రుద్రాక్ష. దీనికి పద్నాలుగు ధారలుంటాయి. చతుర్దశముఖి రుద్రాక్ష పరమశివుని స్వరూపానికి ప్రతీక. ఉపనిషత్తులలో ఇది శివుని నేత్రంగా చెప్పబడినది. ఇది కూడా అరుదుగా లభించే రుద్రాక్ష. దీనిని ధరించిన వారికి ఏ విధమైన కష్టములు రావు. అన్ని పాపములు వెంటనే పోవును. అన్ని రకముల వ్యాధులు వెంటనే శాంతించును. ఆరోగ్యము ప్రాప్తించును. భక్తి, ప్రేమ, దయాగుణములు పెంపొందును. ఇది ఏకముఖి రుద్రాక్ష వలె పవిత్రమైనది.

### గౌరీశంకర రుద్రాక్ష



రెండు రుద్రాక్షలు సహజకృతిలో జంటగా కలిసి (అతుక్కుని) ఉండే దానిని గౌరీశంకర రుద్రాక్ష అని అంటారు. ఇది ఆదిదంపతులయిన పార్వతీ పరమేశ్వరుల స్వరూపానికి ప్రతీక. గౌరీశంకర రుద్రాక్ష శక్తివంత మయినది. ఇది ఏకముఖి రుద్రాక్ష లోటును తీర్చగల రుద్రాక్ష. దీనిని ఇంటిలో పూజామందిరము, ధనము ఉంచే పెట్టెలో ఉంచితే శుభములు కలుగును. దీనిని కలిగిన గృహము సుఖ సంతోషములతో విరాజిల్లును.

**ప్రకటనలు చూసి మోసపోవద్దు**

**రుద్రాక్ష పవిత్రతపట్ల ఎవ్వరికీ అపనమ్మకం లేదు కానీ ! వచ్చిన చిక్కల్లా సరియైన రుద్రాక్ష ఏది అది ఎక్కడ లభిస్తుంది అన్నదే ! వంద సంవత్సరములకు పైగా శైవసంబంధిత క్రతువుల పరిజ్ఞానం, రుద్రాక్షల పట్ల స్పష్టమైన అవగాహన ఉన్నటువంటి ములుగు వంశం వారు ప్రఖ్యాత జ్యోతిష్య శాస్త్రవేత్త పండిట్ శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు గారి పర్యవేక్షణలో స్వచ్ఛమైన అన్ని ముఖాల రుద్రాక్షల కొరకు సంప్రదించండి.**

## ములుగు రుద్రాక్ష ఎంపోరియం

**నారాయణ నాయక్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాదు.**

**ఫోన్. 040-24750274, సెల్. 9440927795.**

# వివిధ హోమాలు ఫలితాలు

"అగ్నిముఖావై దేవాః" అగ్నిముఖముగానే సమస్తమైనటువంటి దేవతారాధనలు జరుగుచున్నవి. వైదికాగ్ని యందు మంత్రపూర్వకముగా ఆయా దేవీదేవతలను ఆవాహన చేసి తత్ దేవతలను సంతృప్తిపరచు విధానమే హోమము. వివిధ కోరికలను అనుసరించి వివిధమైన హోమములు చెప్పబడినవి. ఆయా హోమములు చేయటం వలన పరమేశ్వరానుగ్రహముననుసరించి ఆయా కోరికలు సిద్ధిస్తాయి.

### లక్ష్మీగణపతి హోమము

ఐశ్వర్యసిద్ధికి, ఆటంకములు లేకుండా కార్య విజయమునకు, ఇంటర్వ్యూలు మొదలైన వాటికి వెళ్ళే ముందు, విదేశీయత్నములు చేయుటకు పూర్వము, పదేపదే ఆటంకములు కలుగుచున్నప్పుడు, అధికారుల మెప్పునకు ఈ హోమము చేయించుకొనుట వలన సత్ఫలితములు కలుగుతాయి. గణపతిస్వామి చతుర్థీ ప్రియుడు గనుక చవితినాడు ఈ హోమము చేయించుకొనడము విశేషము.

### ఋణవిమోచక గణపతి హోమము

ఋణపీడ అధికముగా ఉన్నప్పుడు దారిద్ర్యబాధ తీరుటకు, ఋణ ప్రయత్నములు చేయుటకు ముందు శుక్రవారం చవితి తిథి కలిసిననాడు ఈ హోమము చేయించడం వలన మంచి ఫలితాలు పొందవచ్చు.

### రుద్రపాశుపత హోమము

పాశుపత ప్రక్రియలో తిరుగులేనిది. ఈ పాశుపత హోమము చేయించడము వలన పరమేశ్వరుడి పూర్ణానుగ్రహం లభిస్తుంది. వివిధ రకాల బాధలు, తీవ్రమైన కష్టాలు, తెలిసీ తెలియక చేసిన పాపాలు పటాపంచలైపోతాయి. చతుర్దశి సోమవారం కలిసిన తిథి ఈ హోమమునకు విశేషమైనది.

### మన్యుపాశుపత హోమము

శత్రుపీడా పరిహారానికి శత్రువులపై విజయమునకు, శత్రుస్తంభనకు, తీవ్రమైన గ్రహబాధల నుండి ఉపశమనము పొందుటకు, వ్యతిరేక ఫలితాల నుండి తప్పుకొని అనుకూల ఫలితాలు సాధించడానికి, కోర్టుకు సంబంధించిన వ్యవహారములలో విజయం పొందడానికి ఈ హోమము ఎంతో ఉపకరిస్తుంది. శనివారంనాడు ఈ హోమం చేయడం చాలా మంచిది.

### కుబేర పాశుపత హోమము

వ్యాపారాభివృద్ధిని, ఐశ్వర్యమును కలుగజేసే ఈ హోమము లక్ష్మీప్రదము. ఐశ్వర్యాధిదేవత అయిన కుబేరునకు సంబంధించినది. పెద్ద మొత్తములో బ్యాంక్‌లో డబ్బు నిల్వ చేయునప్పుడు ఈ హోమము చేయించుకొనడము మంచిది. ఆర్థిక పురోగతి కోరుకునే వారు స్థిరమైన ఐశ్వర్యమునకు స్వాతి నక్షత్రం శుక్రవారం కలిసిననాడు ఈ హోమము చేయించుకొనుట వలన మంచి ఫలితాలు సాధించవచ్చు.

### అమృత పాశుపత హోమము

అపమృత్యు యోగమును నివారించి అఖండ ఆయురారోగ్యములను ప్రసాదించే అద్భుతమైన హోమమే అమృత పాశుపత హోమము. తీవ్రమైన అనారోగ్యము, విష జ్వరాలు, ఆరోగ్యపరముగా సంభవించే వివిధ రకాల బాధల నుండి విముక్తి పొందుటకు దీర్ఘాయువునకు ఈ హోమము ఉపకరిస్తుంది. మృత్యుంజయ మహామంత్రజపము చేసి ఈ హోమము చేయుటవలన మంచి ఫలితం సిద్ధిస్తుంది.

### కన్యాపాశుపత హోమము

వివాహము ఆలస్యమవుతున్నప్పుడు, జాతకము నందలి వైవాహిక భావ దోష పరిహారము కొరకు ఈ హోమము చేస్తారు. ఈ హోమము చేయుట వలన శీఘ్రగతిన వివాహ సంబంధములు కుదురుతాయి. యువతీ, యువకులకు కళ్యాణయోగమును సంప్రాప్తింపజేసే శుభప్రద హోమమే కన్యాపాశుపత హోమము.

### నవగ్రహ పాశుపత హోమము

వ్యతిరేక దిశలో దశాంతర్దశనాథులు ఉన్నప్పుడు అనేకమైన గ్రహములు వ్యతిరేక స్థానములలో ఉన్నప్పుడు తీవ్రమైన గ్రహపీడ కలిగినప్పుడు గ్రహమౌఢ్యములో జన్మించినప్పుడు నవగ్రహ దుష్ఫలితముల నుండి రక్షణ పొందుటకు నవగ్రహముల పూర్ణానుగ్రహమునకు ఈ హోమము ఉపకరిస్తుంది. పుష్యార్క సప్తమీ యోగము నాడు ఈ హోమము విశేష ఫలప్రదము.

### అఘోరపాశుపత హోమము

ఎంతో శక్తివంతమైనది. ఈ ప్రక్రియ తెలిసినవారు చాలా అరుదు. ప్రయోగ బాధల నుండి విముక్తి పొందడానికి ఇంతకు మించిన మార్గం లేదు. శతృపీడా పరిహారార్థం, జాతకము నందలి ఏలినాటి శని, అర్ధాష్టమ శని, శని మహర్దశ, శని అంతర్దశా సత్ఫలితాలకు ఈ హోమము ఉపయుక్తమైనది. శనివారం పుష్యమీ నక్షత్రము చతుర్దశినాడు ఈ హోమము చేయుట వలన సత్ఫలితాలు పొందవచ్చు.

### మహాపాశుపత హోమము

పాశుపతములలో మహాపాశుపతమునకు అత్యున్నతమైన స్థానం ఉన్నది. ఈ హోమము చేయుట వలన శివానుగ్రహం సిద్ధిస్తుంది. జాతకముననుసరించి ఉండే పదహారు విధములైన



mulugu.com

కాలసర్పదోషముల నుండి రక్షణ పొందుటకు ఈ హోమము ఉపకరిస్తుంది. విధివిధానముగా ఈ హోమము చేయించుకొనుట వలన సత్ఫలితాలు పొందవచ్చు.

**భృగు పాశుపత హోమము**

భృగు షట్క దోషము, భృగాష్టమ దోషము, షష్ఠాష్టక దోషము ఉన్నప్పుడు, జీవితములో విలాసములకు, సుఖములకు కారకుడైన శుక్రుని యొక్క వ్యతిరేక ఫలితముల నుండి రక్షణ పొందుటకు భృగు పాశుపత హోమము ఉపకరిస్తుంది. స్వాతి నక్షత్రం శుక్రవారంనాడు ఈ హోమము చేయుట అత్యంత శుభప్రదం. శుక్రమౌఢ్యములో జన్మించిన వారు ఈ హోమము చేయించుకొనుట మంచిది. ఈ హోమము ద్వారా శుక్ర దశాంతర్దశలు నడుస్తున్నవారు సత్ఫలితములు పొందవచ్చు.

**మేధాదక్షిణామూర్తి హోమము**

మేధాదక్షిణామూర్తి హోమము చేయుట వలన విద్యాభివృద్ధి కలుగుతుంది. మేధస్సు పెరుగుతుంది. ముఖవర్చస్సు పెంపొందుతుంది. సమయస్ఫూర్తి ఏర్పడుతుంది. వివేకము సత్ప్రవర్తన పెంపొందుతాయి. తీవ్రమైన ఒత్తిడుల నుండి విముక్తి కలిగి మనశ్శాంతి ఏర్పడుతుంది. కార్తీక పౌర్ణమినాడు ఈ హోమము చేయించడం వలన సత్ఫలితాలు కలుగుతాయి.

**సుదర్శన హోమము**

వైష్ణవంలో ఎంతో విశిష్టమైనది సుదర్శన హోమము. ఏ దారీ తోచనప్పుడు ఈ హోమము చేయుట వలన సరియైన మార్గము లభిస్తుంది. శత్రుబాధల నుండి విముక్తికి సమస్తమైన భూత, ప్రేత, పిశాచ బాధా నివారణకు, ప్రయోగముల నుండి రక్షణకు, ఉద్యోగపరంగా వచ్చే చిక్కుల నుండి రక్షణ పొందడానికి ఉపయుక్తమైన హోమము.

**సరస్వతీ హోమము**

విద్యాధిదేవత అయిన సరస్వతీ హోమము చేయించుకొనడం వలన విద్యా లాభం కలుగుతుంది. వ్యాకరణము, సంగీతము, సాహిత్యము, వీణా, వేణువు, మొదలైన సాంప్రదాయ వాయిద్యములలో, సంగీత కళలలో ప్రావీణ్యత, మనో నిర్మలత్వము, చక్కని వాక్కు లభిస్తాయి. మూలా నక్షత్రంనాడు ఈ హోమము చేయించడం విశేషం.

**చండీ హోమము**

నవరాత్రులలో మహర్నవమినాడు ఈ హోమము చేయడం ఆచారంగా వుంది. అపరాజితగా పేరు పొందిన చండీ హోమం చేయించడం వలన రాజకీయాలలో గెలుపు, ఉద్యోగ పదోన్నతి, అశక్యమైన కార్యముల యందు సహితము విజయము సిద్ధిస్తాయి. రాహుగ్రహ పీడా పరిహారానికి ఇంతకు మించిన మంచి మార్గం లేదు. "కలౌచండి వినాయకౌ" కలియుగంలో చండీ, వినాయకులు ప్రత్యక్ష ఫలప్రదులు.

**మహాలక్ష్మీ హోమము**

అష్టైశ్వర్యములకు అధిదేవతైన మహాలక్ష్మీ హోమము విధివిధానముగా చేయుట వలన సిరిసంపదలు ధనధాన్య సమృద్ధి శుభయోగము, అదృష్టము, అఖండ సౌభాగ్యము, ఓజస్సు, తేజస్సు కలుగుతాయి. దీపావళి పండుగనాటి అర్ధరాత్రి ఈ హోమం చేయడం వలన లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది. మాసములలో శ్రావణ మాసము, నక్షత్రములలో స్వాతి, శ్రవణా నక్షత్రములు ఈ హోమమునకు విశేషమైనవి.

**మహాకాళీ హోమము**

అపమృత్యునివృత్తికి, అంతఃశత్రు బహిఃశత్రు బాధా నివారణకు, ప్రయోగ బాధా నివృత్తికి, భూత, ప్రేత, పిశాచ ఉగ్రగ్రహ పీడా పరిహారానికి, భూత, భవిష్యత్ వర్తమానములలో రక్షా కవచమై రక్షించే అద్భుతమైన మహత్తర శక్తివంతమైనటువంటి హోమము మహాకాళీ హోమము. ఈ హోమము సాయంసంధ్యా సమయంలో చేయడం చెప్పదగినది. శాంతి కర్మలయందు చంద్రకళలు వృద్ధి చెందుతున్నప్పుడు ఉగ్రకర్మలయందు చంద్రకళలు క్షీణించినప్పుడు ఈ హోమము చేయాలి.

**వనదుర్గాంబ హోమము**

తిరుగులేని సత్ఫలితాలను ఇచ్చే హోమములలో శిరోమణి వంటిది వనదుర్గాంబ హోమము. ఆశ్వీయుజ కార్తీక మాసములు ఈ హోమమునకు విశేషమైనవి. ఉన్నత పదవీ యోగము, విదేశీ యానము, చిరకాలముగా తీరని వివాదాలు, కోర్టు తగాదాలు, వ్యతిరేక గ్రహస్థితి, సర్వగ్రహ బాధా పరిహారానికి శుభపరంపరకు అన్నివిధములైన బాధలు, భయాలు, పీడలు తీరి శాంతి సంతోషం చేకూరుటకు దేవీకృపకు విశేషమైన హోమము.

**అశ్వారూఢాంబా హోమము**

ఈ హోమము గురించి తెలిసినవారు చాలా అరుదు. అశ్వారూఢాంబా హోమము చేయించుట వలన సంఘములో గౌరవ ప్రతిష్ఠలు, పేరు, పలుకుబడి, అధికారుల మెప్పు, ఉన్నత పదవి, విలాసవంతమైన వస్తు సమృద్ధి, అఖండ కీర్తితో కూడిన ఐశ్వర్యము, అన్నీ సమృద్ధిగా చేకూరుతాయి. విశేషించి వ్యాపార స్థానమునకు, పేరు ప్రఖ్యాతులు రావడానికి, వ్యాపారము లాభదాయకముగా సాగుటకు ఈ హోమము ఉపకరిస్తుంది. పౌర్ణమీ తిథి ఈ హోమమునకు విశేషమైనది.

**గమనిక :- హోమము యొక్క ఫలము కచ్చితముగా నిర్దేశించగలిగినవాడు ఆ పరమేశ్వరుడే! మనది కేవలం ప్రయత్నం మాత్రమే.**

సంప్రదించవలసిన చిరునామా : **శ్రీ శివజ్యోతి జ్యోతిష్యాలయం**
**రెండవ అంతస్తు, నారాయణ నాయక్ కాంప్లెక్స్, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాదు. 95.**
**ఫోన్. 040-24758435, సెల్. 9849453449, 9440927795,**

బంధువులను కూడా శత్రువులుగా మార్చే శక్తి ధనానికి మాత్రమే ఉంది.

www.mulugu.com